# సైకత వెంకటేశ్వర సన్నిధి వద్ద ఘనంగా హోళీ వేడుకలు

**హోలీ అంటే రంగుల ఆట కాదు. మనసుల కలయిక**

**జగిత్యాల, మార్చి 04, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** భారతీయ సంస్కృతిలో పండుగలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కావు. అవి మన ఆత్మను, ఆచారాలను, ఆలోచనలను తీర్చిదిద్దే ఆధ్యాత్మిక పాఠాలుగా నిలుస్తాయి.హోలీ అంటే ఒకరిపై ఒకరు రంగులు వేసుకోవడం అనుకుని, రక రకాల రంగులు వేసుకుంటారు.నిజానికి వేసుకోవాల్సినది సంగ్ కా రంగ్ సాంగత్యము అనే రంగు పరమాత్మ సాంగత్యము అనే రంగు వేసుకుని అందరికీ వెయ్యాలి పరమాత్మ సాంగత్యము లో ఉంటూ అందరినీ పరమాత్మ సాంగత్యము లోకి తీసుకుని వెళ్ళాలి ఇదే సత్సాంగత్యము సత్సంగము హోలీ అంటే సంబరం మాత్రమే కాదు సంస్కృతి సజీవతహోలీ అంటే రంగులే కానీ ఆ రంగుల వెనుక ప్రకృతి సోయగం ప్రకృతి ఇచ్చిన ఈ వర్ణాలను మనం పరస్పరం పంచుకోవడము భారతీయ సంస్కృతికి ప్రతిబింబం హోలీ అలాంటి మహోన్నత పండుగల్లో 'హోలీ' ఒకటి. శిశిర ఋతువుకు వీడ్కోలు పలుకుతూ వసంతాన్ని ఆహ్వానించే ఈ రంగుల పండుగ, భారతీయ జీవన శైలిలో ఆనందం, ఐక్యత, భక్తి అనే విలువలను సమగ్రంగా ప్రతిబింబిస్తుంది. ఈసంవత్సరం మార్చ్ 3 న సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్న తరుణంలో 2026 మార్చ్ 04 బుధవారం రోజున పట్టణములోని ఎక్సిబిషన్ గ్రౌండ్ లో 21 ఫీట్స్ సైకత ఇసుక వెంకటేశ్వర స్వామి సన్నిధిలో హోలీ ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ సామాజిక వేత్త తౌటు రాంచంద్రం దంపతులు మాట్లాడుతూ హోలీ అంటే ప్రహ్లాద హిరణ్యకశిపుడు హోలిక పురాణ గాథ, అహంకారానికి ప్రతీకగా నిలిచిన హిరణ్యకశిపుడి దురహంకారాన్ని, భక్తి శక్తి ఎలా జయించిందో ఈ కథ తెలియజేస్తుంది. హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి జయమనే సందేశం తరతరాలకుఅందుతోంది. ఈ గాథ భక్తి పరాక్రమాన్ని మాత్రమే కాకుండా, అధికార దుర్వినియోగం ఎంత శక్తివంతమైనదైనా సత్యం ముందు నిలబడలేదనే నైతిక బోధనను కూడా ఇస్తుంది. హోలీ అంటే రంగులు. కానీ ఆ రంగుల వెనుక ప్రకృతి సోయగం దాగి ఉంది. పసుపు పూలు, గులాబీలు, చెర్రీ పుష్పాలు, నీలి ఆకాశం ప్రకృతి ఇచ్చిన ఈ వర్ణాలను మనం పరస్పరం పంచుకోవడం అంటే ప్రకృతితో మన అనుబంధాన్ని పునరుద్ఘాటించడం. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ సహజ వనరులతో తయారైన రంగులనే వినియోగించడం పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్య రక్షణకు దోహదం చేస్తోంది. హోలీకి కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేవు. ఉత్తర భారతదేశంలో ఘనంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించింది. ఇది





వైవిధ్యంలోని ఏకత్వాన్ని ప్రతిబింబించే పండుగగా నిలుస్తోందిఅని అన్నారు సైకత వెంకటేశ్వర నిర్వాకురాలు వేముల ఉమారాణి మాట్లాడుతూ నేటి కాలంలో సామాజిక మాధ్యమాల కారణంగా విభేదాలు పెరుగుతున్న సందర్భంలో, హోలీ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుంది రంగులు కలిసినప్పుడే అందం పెరుగుతుంది మనుషులు కలిసినప్పుడే దేశం బలపడుతుంది. ఈ వేగవంతమైన జీవితంలోని జీవనశైలి మధ్య మనిషి ఒంటరితనాన్ని అనుభవిస్తున్నాడు. అలాంటి పరిస్థితుల్లో హోలీ ఒక ఉత్సాహం గా పనిచేస్తుంది. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసినటువంటి భక్తులు హ్యాపీ హోలీ అంటూ పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటు హోలీ సంబరాలను చేసుకున్నారు ఈ సందర్భంగా జగిత్యాల పట్టణానికి చెందిన అమావాస్య అన్నపూర్ణ ప్రసాద సేవ సమితి చైర్మన్ చకినం ప్రసాద్ మాట్లాడుతూ చిన్న చిన్న విభేదాలను మరిచి క్షమాపణలు కోరుకోవడం ఇవన్నీ మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. అలాగే ఈ కాలంలో రసాయన రంగుల అధిక వినియోగం, నీటి వృథా, అసభ్య ప్రవర్తన వంటి ప్రతికూల అంశాలు హోలీ అసలైన ఆత్మను దెబ్బతీస్తున్నాయి. అందుకే సహజ రంగులతో, సుస్థిర విధానాలతో హోలీని జరుపుకోవడం సమయానుకూలం భాషలు, సంప్రదాయాలు, వేషాలు భిన్నమైనా మనం ఒకటే అన్న భావనను బలపరిచే పండుగ హోలీ. ఇది కేవలం రంగుల సంబరం కాదు భక్తి, భ్రాతృత్వం, భవిష్యత్తుపై ఆశ అనే మూడు విలువల సమ్మేళనం. ఈ హోలీ మనకు కేవలం ఆనందాన్నే కాదు, ఆలోచననూ అందించాలి. చెడును దహనం చేసి మంచిని ఆహ్వానిద్దాం. సహజ రంగులతో ప్రకృతిని కాపాడుదాం. విభేదాలను మరిచి హృదయాలను కలుపుదాం అని అన్నారు తదుపరి రిటైర్డ్ ఉపాధ్యాయులు గంప రాములు మాట్లాడుతూ హోలీ అంటే కేవలం రంగుల ఆట కాదు మనసుల కలయిక, హోలీ అంటే సంబరం మాత్రమే కాదు సంస్కృతి సజీవత, రంగుల పండుగ దేశానికి రంగుల భవిష్యత్తును అందించాలి అని ఆ ముక్కోటి దేవుళ్లను వేడుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు మురికి వెంకట రమణ మాట్లాడుతూ భారతదేశం వైవిధ్యానికి ప్రతీక భాషలు సంప్రదాయాలు, వేషాలు భిన్నమైనా మనం ఒకటే అన్న భావనను బలపరిచే పండుగ హోలీ. ఇది కేవలం రంగుల సంబరం కాదు భక్తి, భ్రాతృత్వం, భవిష్యత్తుపై ఆశ అనే మూడు విలువల సమ్మేళనం, ఈ హోలీ మనకు కేవలం ఆనందాన్నే కాదు, ఆలోచననూ అందించాలి. చెడును దహనం చేసి మంచిని ఆహ్వానించి అందరం కలిసి ఉండాలి అంటూ సహజ రంగులతో ప్రకృతిని కాపాడుదాం. విభేదాలను మరిచి హృదయాలను కలుపుదాం అని తెలిపారు పిదప సైకత వేంకటేశ్వర స్వామి నిర్వాకురాలు కొండ్ర రమాదేవి మాట్లాడుతూ హోలీ అందరి జీవితాల్లో రంగుల మాయం కావాలని ఈ హోలీ రంగుల వెనుక ప్రకృతి సోయగం దాగి ఉంది. పసుపు పూలు, గులాబీలు, చెర్రీ పుష్పాలు, నీలి ఆకాశం ప్రకృతి ఇచ్చిన ఈ వర్ణాలను మనం పరస్పరం పంచుకోవడం అంటే ప్రకృతితో మన అనుబంధాన్ని పునరుద్ఘాటించడం లాంటిదే ఈ హోలీ రంగుల మధ్య ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సైకత వెంకటేశ్వర నిర్వాకులు వేముల ఉమారాణి ,కొండ్ర రమాదేవి,గూడూరీ నరేష్, గూడూరీ గాయత్రీ, అన్నపూర్ణ ప్రసాద సేవసమితి నిర్వాకులు చకినం ప్రసాద్, మురికి వెంకట్ రమణ, సంగమ్ భూమయ్య, గంపరాములు, బోనగిరి సురేష్ సామాజిక కార్యకర్తలు తౌటు రాంచంద్రం దంపతులు భక్తులు తదితరులు పాలుగొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన కార్యాచరణపై కలెక్టర్ ఆదేశాలు

**పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణకు సూచన**
**జిల్లా కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 4:** జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమన్వయంతో, సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి, అనంతరం ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ఆరోగ్య శిబిరాలు, రోడ్డు భద్రత అవగాహన, సంక్షేమ పథకాల అమలు, పిల్లల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారం, రైతులకు సాగు సలహాలు,






విద్యా వ్యవస్థ బలోపేతం, యువతక్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల స్థాయి పర్యవేక్షించి భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను తనిఖీ చేయాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త నిర్వహణ, పిచ్చి మొక్కల తొలగింపు, ప్రభుత్వ భవనాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. అలాగే మహిళా సంఘాల రుణాల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, పన్నుల వసూళ్లపై అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమాలపై శాఖల వారీగా రోజువారీ ప్రగతి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సీపీవో సంజీవరావు, ఉమ్మడి జిల్లా బిసి గురుకులాల సమన్వయకర్త రాంబాబు ,ఎస్సీ డీడీ శ్రీలత ,బీసీ డీడీ విజయలక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే రహ్ వీర్ పథకం ద్వారా రూ.25 వేల

**జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్..**

**జగిత్యాల జిల్లా మార్చి 04 అక్షర రేఖ న్యూస్** రోడ్డు ప్రమాదాల సమయంలో గాయపడిన వారికి తక్షణ సహాయం అందించి వారి ప్రాణాలను కాపాడే బాధ్యతగల పౌరులను (గుడ్ సమారిటన్స్) ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రహ్ వీర్ పథకం" ద్వారా రూ.25,000/- నగదు పారితోషికం ప్రశంసా పత్రం అందజేయబడుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు., దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు. కానీ కొంతమంది పౌరులు పోలీస్ కేసులు ఉండొచ్చనే భయంతో గాయపడిన వారికి సహాయం చేయడానికి వెనుకంజ వేస్తున్నారని ఈ భయాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం "రహ్ వీర్ పథకం"ను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలను కాపాడిన వారికి ప్రభుత్వం రూ.25 వేల నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంసా పత్రం అందజేస్తుంది. సహాయం చేసిన వ్యక్తిపై ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ సేవలకు సమాచారం ఇవ్వాలని, సమీపంలోని ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రికి గాయపడిన



వారిని తరలించాలని సూచించారు. ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించి ప్రాణాలను కాపాడే కార్యంలో భాగస్వామి కావాలని కోరారు.

# సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన సర్పంచ్ పోట్రు స్వప్న శరత్ ...

**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ తల్లాడ మార్చి 4** తల్లాడ మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామ సర్పంచ్ పోట్రో స్వప్న శరత్ బాబు గ్రామంలో పలు కాలనీలో మిగిలి ఉన్న సిసి రోడ్లకు సుమారుగా 23 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టబోతున్న పనులను కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగినది, ఈ సందర్భంగా సర్పంచ్ పోట్రూ సప్న శరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వంగా ముందున్న ప్రభుత్వం అంటూ భవిష్యత్తులో మరిన్ని పథకాలను గ్రామంలో తీసుకొచ్చే విధంగా మరింత బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పెద్దగోపతి గ్రామ పంచాయతీ రైతుల విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ అనిదీప్ దురిశెట్టిను కలిసిన కొణిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు ఊటుకూరి రంజిత్,



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 4** పెద్దగోపతి గ్రామ పంచాయతీలో తలపునే నీళ్లు ఉన్నా ఎండిపోతున్న పామ్ చెరువు సమస్యపై స్పందిస్తూ, "తలపునే నీళు ఉన్నా ఎండిపోతున్న పామ్ చెరువు" అనే శీర్షికతో సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన కొణిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు ఊట్కూరు రంజిత్ నేడు రైతుల విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రంజిత్ పెద్దగోపతి గ్రామ పంచాయతీ పరిధిలోని పామ్ చెరువుకు తగిన విధంగా నీటి విడుదల జరగకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ కి వివరించారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రస్తావిస్తూ, వెంటనే తగు చర్యలు తీసుకుని చెరువుకు నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే నీటి విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తగు సూచనలు చేసినట్లు తెలిపారు.


## హోలీ సంబరాల్లో మునిగిన పేరుపల్లి తండా

**మాజీ సర్పంచ్ అజ్మీరా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**



పేరుపల్లి, ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 4: పేరుపల్లి గ్రామంలోని తాండాలో హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ అజ్మీరా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు, పెద్దలు, మహిళలు అందరూ కలిసి పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. తాండాలో పండుగ వాతావరణం నెలకొని, ప్రతి ఒక్కరూ ఆనందంగా హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.గ్రామ ఐక్యతకు ప్రతీకగా ఈ వేడుక నిలిచిందని గ్రామ పెద్దలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పండుగలను అందరూ కలిసి ఐక్యంగా జరుపుకోవాలని మాజీ సర్పంచ్ అజ్మీరా నాగేశ్వరరావు అన్నారు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కొడిమ్యాల మండలంలో ఘనంగా జాతీయ లైన్మెన్ దినోత్సవ వేడుకలు



**జగిత్యాల ,మార్చి 04 అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** కొడిమ్యాల మండలంలో జాతీయ లైన్‌మెన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యుత్ శాఖ కార్యాలయం ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలకు ఏఈలు, ఎఈఈలు, సిబ్బంది, లైన్‌మెన్‌లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రతిరోజూ ఎండ, వర్షం, గాలులు లెక్కచేయకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ అందించేందుకు లైన్‌మెన్‌లు అహర్నిశలు శ్రమిస్తున్నారని అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల్లో కూడా సేవాభావంతో పనిచేస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ లోపాలు తలెత్తినప్పుడు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించడం వారి కర్తవ్యనిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన లైన్‌మెన్‌లను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. లైన్‌మెన్‌ల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం ముగింపులో లైన్‌మెన్‌ల ఐక్యతను ప్రతిబింబించేలా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు విశ్వసనీయ విద్యుత్ సేవలు అందించేందుకు మరింత కృషి చేస్తామని వారు సంకల్పం వ్యక్తం చేశారు.

## రఘునాథపాలెం మండలంలో ఏదెచ్చగా సాగుతున్న ప్రభుత్వ భూముల దురాక్రమణ......



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ మార్చి 4** పువ్వాడ ఉదయ్ నగర్లో పద్దెనిమిది ఎకరాల ఎస్సైండ్ ల్యాండును మింగేసిన సంఘటన మరవక ముందే దాని పక్కనే ఆనుకుని ఎనిమిది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం.... ఎనిమిది ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమించి పామాయిల్ తోటతో పాటు అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణానికి తెగబడ్డ మట్టి వ్యాపారి..... గత ప్రభుత్వంలో పెద్దల అండతో చెలరేగిపోయిన సదరు మట్టి వ్యాపారికి ఈ ప్రభుత్వంలో కూడా బడా నాయకుల అండదండలు.... ముఖ్యంగా రఘునాథపాలెం మండల అధికార పార్టీ నాయకులుగా చెలామణి అయ్యే ఆ నలుగురు నాయకుల ప్రమేయంపై అనుమానాలు.... ఇంత జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న మండల రెవెన్యూ అధికారులు,ఈ మొత్తం ఎపిసోడ్ లో రెవెన్యూ అధికారుల పాత్రపై స్థానికుల్లో తీవ్ర స్థాయిలో ఆగ్రహం.... ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర వార్తా కథనం రేపు ఉదయం మీ "జనం ముచ్చట" లో......

